# <u>పత్రికా ప్రకటన</u>

తేది.17.07.2017.

## 9వ తరగతి విద్యార్థిని ఆత్మ హత్య కేసులో మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకుని జువనైల్ హోమ్‌కు తరలించిన పెనమలూరు పోలీసులు

పెనమలూరు మండలం, కానూరు గ్రామం, సనత్‌నగర్‌లోని మసీదు వద్ద నివసించే కర్రి గోవిందరావు పెద్ద కుమార్తె కర్రి సౌమ్య (14) అనే మైనర్ బాలిక పటమట, రైతు బజార్ వద్ద హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతుంది. సౌమ్య చెల్లెలు కూడా అదే స్కూల్‌లో 7వ తరగతి చదువుతుండగా ప్రతి రోజు వీరిద్దరు ఇంటి నుండి పాఠశాలకు నడుచుకుంటూ రాకపోకలు సాగిస్తుంటారు.

ఈ నేపథ్యంలో గత వేసవి కాలంలో సౌమ్య ఆమెతోటి స్నేహితురాళ్ళతో కలసి మార్గ మధ్యలో ఉన్న బాజీ చికిన్ షాపు వద్దకు మంచినీళ్ళ కోసం వెళుతుండేవారు. ఆ క్రమంలో అదే చికిన్ షాపులో పనిచేసే 16 సం॥ల మైనర్ బాలుడు సౌమ్యను పరిచయం చేసుకుని, ప్రతిరోజూ ఆమె స్కూల్ నుండి ఇంటికి తిరిగి వెళ్ళే సమయంలో రైతుబజార్ జంక్షన్ నుండి సనత్ నగర్ వరకు వెంబడిస్తూ కామెంట్‌లు చేస్తూ వేధించేవాడు. ప్రతిరోజు తనను మైనర్ బాలుడు వేధిస్తున్న విషయం_సౌమ్య ఇంట్లో పెద్దలకు చెప్పకుండా, తన చెల్లెలు మరియు స్నేహితురాలికి మాత్రమే చెప్పి, తనలో తాను బాధపడేది.

ఈ క్రమంలో ప్రతిరోజు మాదిరిగానే ది.12.07.2017న ఉదయం సుమారు 8.30 గంటలకు సౌమ్య మరియు తన చెల్లెలితో కలసి ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళింది. సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం సుమారు 5.30 గం॥లకు సౌమ్య, తన చెల్లెలు మరియు తన స్నేహితురాలు ముగ్గురు కలసి ఇంటికి వెళుతుండగా అదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థి సైకిల్‌పై అతని ఇంటికి వెళుతుండగా ఆ విద్యార్థిని మైనర్ బాలుడు ఆపి తనను సైకిల్ ఎక్కించుకోవాల్సింగా అతనిని అడిగి, అతని సైకిల్‌పై ఎక్కి సౌమ్యను వెంబడిస్తూ అసభ్యకర పదజాలంతో సౌమ్యను వేధించాడు. మైనర్ బాలుడి చేష్టలకు కోపగించుకున్న సౌమ్య చెప్పుతో కొడతానని అతన్ని హెచ్చరించడం జరిగింది. తనను చెప్పుతో కొడతానని హెచ్చరించిన సౌమ్యపై మైనర్ బాలుడు ఉమ్మివేసి అవమానించాడు. ఈ నేపథ్యంలో తనను వేధించిన విషయం గురించి మరుసటి రోజు తన పాఠశాల హెడ్‌మాస్టారు గారికి ఫిర్యాదు చేస్తానని తన స్నేహతురాలికి సౌమ్య చెప్పడం జరిగింది.

ఈ క్రమంలో అదే రోజు ఇంటికి చేరుకున్న సౌమ్య తనను మైనర్ బాలుడు చేసిన అవమాన భారాన్ని భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై బెడ్‌రూమ్‌లో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. జరిగిన సంఘటన గురించి తొలుత విద్యార్థిని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి నిరాకరించారు. అయితే పోలీసులు విద్యార్థిని ఆత్మహత్య గురించి అందిన సమాచారంపై సంఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, నిందితుడిని అరెస్ట్ చేసి వారికి చట్టపరమైన న్యాయం చేస్తామని బరోసా కల్పించిన నేపథ్యంలో మృతురాలి కుటుంబ సభ్యులు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

ప్రాథమిక దర్యాప్తులో భాగంగా మృతురాలు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అన్ని కోణాల్లో విశ్లేషించి ది.17.7.17న ఈ కేసులో జువనైల్‌ను (16) అదుపులోకి తీసుకుని అతన్ని జువైనల్ హోమ్‌కు పంపడం జరిగింది.

-- xx --